





# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురంగా

# బతుకమ్మ

## దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆడిపాడిన ప్రముఖులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌తో పాటు ఆయన సతీమణి ఇందు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, పల్లెబోయిన భారతి చంద్రం, మిక్కిలినేని మంజులనరేంద్ర, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, చామకూరీ వెంకటనారాయణ, మదూరి ప్రసాద్, రావూరికరుణ సైధు బాబు, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, పాకాలపాటి విజయనిర్మలశేషగిరి, సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నాయకులు మాట్లాడుతూ.. బతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ ముందు నవరాత్రులు ప్రత్యేకమైనవి ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం రాష్ట్రాన్ని అధికంగా ఉంచాలని రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవాలని అనేక రకాలుగా రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది.గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో” పాటల వెనుక ఉండే మర్మం ఇదే. బతుకమ్మ పండగ విశిష్టతను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులవారు వివరించినారు.. కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,బలుసు లక్ష్మీ,ఊరుకొండ చంద్రిక, దేవత్ దివ్య,మందపల్లి నాగమణి,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య, సమీరా, భవానీ, ఏలూరి రవికుమార్ తదిత నాయకులు పాల్గొని బతుకమ్మ వేడుకలను హైలైట్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిపాడారు.

